అంతచేస్తే ఇంతేనా!

పండా ఆదినారాయణమూర్తి

సుఖం అంటే ఏమిటో అసలు అర్థం కాక ఆలోచిస్తున్నాడు ఎల్లప్ప. తన యిన్నాళ్ళ జీవితంలో సుఖం అనుభవించింది సున్నా. తనకిప్పుడు తక్కువ వయస్సేమీ కాదు—భవిష్యత్తులో అంటూ కూచోటానికి. కాస్తో కూస్తో తేడాలో అరవయ్యేళ్లు నిండుతాయి తనకి. మంచి సంబంధాలు కాకపోయినా ఎలాగో లాగ యిద్దరు కూతుళ్ళకీ పెళ్ళి చేశాడు. అంతటితో వదలిపోలేదు బరువు. ఇంకా బంగారాయంత—తను మోయలేనంత—బరువుంది. ఆఖరి కూతుర్ని లచ్చికి పెళ్ళి చేయాలి. కానీ డబ్బెక్కడ వుంది? కూలోళ్ళలోకూడా కట్నాలైతే ఎలా చచ్చేది! "ఇరవై ఏళ్ళొచ్చినా పిల్లకి యింకా పెళ్ళి చేయలేదేంట్రా ఎల్లప్పా" అని కుండ పగలేసినట్లు అడగడమే గాని — ఓడుకూడా తన కొడుక్కి కట్నంలేకుండా కట్టుకోడు...ఛా! ఎదవలోకం—అతనికి ఆవేశంతోపాటు ఆగ్రహంకూడా మితిమీరిపోగా కాలుతూ కాలుతూ వున్న చుట్టపీకని నేలమీద విసిరికొట్టి తుపుక్కున వుమ్మేశాడు.

"దానికేంనోటు. లచ్చి లచ్చనంగా వుంటాది. ఎదవలు! దమ్మిడీ రాబడిలేనోళ్లు కూడా ఏభైలూ, అరవైలూ కట్నాలడగడమే."

అతనికి లోకంమీద అసహ్యం వేసింది. తర్వాత అలివిమాలిన కోపంకూడా వచ్చింది. లోకం తనను చూచి వెగటుగా పకాలున నవ్వినట్లుంది, రెండు పదహార్ల పళ్ళుసుకొని. అతనిఆగ్రహం అంచులు దాటింది. పళ్ళు పటపట కొరికాడు!- అంతకన్న యింకేమీ చేయలేక

ప్రొద్దున్నే లేచి మిల్లుకి వెళ్ళిపోయాడు ఎల్లప్ప. సూర్యోదయంనుండి సూర్యాస్తమయంవరకు రెక్కలు విరుచుకు పని చేసినా ఒక డొక్కయినా నిండదు. అతని మీద జాలి తలచినట్లు...రెండుపదులు పడేస్తాడు నెలకి ఆ మిల్లుప్రొప్రయిటరు. ఆ రెండుకాగితాలతోటే సాగిపోవాలి సంసారం. జీతానికి తగ్గట్టు జనంకూడా చాల తక్కువే వున్నారు యింట్లో!...నలుగురూ - ఎల్లప్ప, భార్య, కూతురూ, అతని ముసలితల్లీని గంజి తాగి బతుకుతున్నా జబ్బేదన్నది లేకపోతే ఎల్లప్ప అంతగా కుమిలిపోడు. అతనికి కష్టాలు తరగని ఆస్తిలాగా తయారైనై. ఇరవైఏళ్ల లచ్చి మిగిలింది పెళ్ళికి. దానికి త్వరగా పెళ్ళి చేసేయాలి. అన్నం అతనికి కొరతపడినా ఆత్మాభిమానం కొరతపడలేదు.

ఆ సాయంత్రం పనిఅయిపోయినతర్వాత యింటికి పోదామని బయలుదేరాడు ఎల్లప్ప. మేనేజరుతోటి చెప్పిపోవటానికి గదిలోకి వెళ్ళాడు. గదిలో మేనేజరు లేడు. తిరిగి వెళ్ళిపోదామని వెనక్కి తిరగబోయే సరికి అకస్మాత్తుగా ఏదో అగపడి వులిక్కిపడ్డాడు. మేనేజరు డ్రాయరు సొరుగు తీసివుంది. నిమిషంసేపు అతను తటపటాయించాడు. క్షణంసేపు అతనికళ్ళు మెరిసినై...అతనికి తెలియనిశక్తి ఏదో అతనిలో ప్రవేశించింది. వణుకుతున్న చేతులికి, తడబడుతున్న కాళ్ళకి బలాన్నిచ్చింది ఆశక్తి. మెల్లిగా అంగలు వేసుకొంటూ డ్రాయరు దగ్గరకి వెళ్ళాడు. ఛా! మళ్ళీ చేతులు వణుకుతున్నాయి. ఇంతవరకూ తను దొంగతనం అంటే ఎరగడు. దొంగలని చీదరించుకొనేవాడు తను "ఛీ" అన్న పనికే యిప్పుడు వుపక్రమించబోతున్నాడు. పరిస్థితులు తనని బానిసగా చేసి "యీ పనికి" ప్రోత్సాహమిస్తున్నాయి కూతురి పెళ్ళి చేయాలి. ఔను! లచ్చికి పెళ్ళి చేసేయాలి యీ దెబ్బతో ... క్షణంసేపు లచ్చి అతని కళ్ళలో మెదిలింది అతనికి ఆవేశం అంచులు తెగి పొర్లింది. నీరసించిన చేతులు తిరిగి బలాన్ని పోసుకొన్నై. మెల్లిగా సొరుగుతీశాడు. అతని కళ్ళు జిగేలుమన్నై. వందరూపాయల నోటు!.. ఆ కాగితాన్ని చూడటం యిదే ప్రథమం అతనికి...అప్రయత్నంగా సొరుగులోనికి చొరవగా చేతులు చొరబడ్డాయి - తీసివేశాయి - మెల్లిగా అంగలో అంగ వేసుకుంటూ గది దాటాడు - మిల్లు దాటాడు - చటుక్కున కాళ్లకు తీవ్రంగా పని చెప్పాడు ఎల్లప్ప.

* * *

"బాబూ."

"........."

"ఏవండి బాబూ" వణుకుతున్న స్వరంతోటి మెల్లిగా అన్నాడు ఎల్లప్ప

"ఆఁ" తలెత్తకుండానే కళ్ళజోడు పైనుండి చూచాడు సుదర్శనం. తత్తరపాటుతో బిత్తర చూపులతో దర్శనమయ్యాడు ఎల్లప్ప.

రొమ్ము దగ్గు



దగ్గులు, జలుబులు, గొంతు పుండ్లు, బ్రాంకైటిస్, ఇవన్నీ యింకా మున్నగునవి ప్రమాదకరమైనవే-శ్వాస విరోధం వున్నటువంటి పెప్స్‌తో తొలగించండి. ... అని వైద్యులు సిఫారసు చేస్తారు.

పెప్స్ సేవించండి.

PEPS

క్రిమి సంహారకరమైన గొంతు, రొమ్ము బిళ్లలు.

మద్రాసులోని ఏజెంట్లు దాదా & కంపెనీ, పార్కు టౌన్, మద్రాసు-3.

★ అంతా చేస్తే ఇంతేనా! ★

"ఏం?" అడిగాడు సుదర్శనం.

"ఆ...ఏమీ లేదు బాబూ" పెదాలు తెగ కొరుకుతున్నై ఎల్లప్పకి.

"మరయితే ఎందుకురా పిలిచింది నన్ను?" గర్జించాడు సుదర్శనం.

బలవంతంగా పెదవులమీదకు చిర్నగవు తెచ్చిపెట్టుకొని, చేతులు నలుపుకుంటూ "అబ్బే, ఏమీ లేదుబాబూ! కొత్త వంద రూపాయిల నోటుకి చిల్లర దయచేస్తారేమోనని" అన్నాడు ఎల్లప్ప. ఇలా అని మొలలో జాగ్రత్తగా ముడివేసి పెట్టిన వంద కాగితాన్ని సుదర్శనం చేతికిచ్చాడు.

కాగితాన్ని అటూ యిటూ తిరగేసి చూచాడు సుదర్శనం. అతనికి తళుక్కున తన భార్య భవిష్యత్తు సినిమా బొమ్మలాగా, కళ్ళల్లో మెదిలింది. తన భార్య యిప్పటికి యిరవై రోజులనుండి మంచం పట్టింది. సరైన మందిప్పించటానికి తనదగ్గర ఎర్రని ఏగానీ లేదు. ఎలాగైనా తన భార్యకు మంచి ట్రీట్‌మెంటు చేయించాలి. ఇప్పుడున్న డాక్టర్ని మానిపించి పెద్దడాక్టర్ని పెట్టించాలి అందుకు డబ్బు అవసరం ఎంతైనా వుంది. తనకి. ఆలోచనల్లో పడి వుక్కిరి బిక్కిరి అయిపోతున్న సుదర్శనం మెదడుకి ఎల్లప్ప అడిగిన మాటతో బ్రేక్ పడింది

"ఏం బాబూ, ఏమీ చెప్పరేం?" మళ్లీ అడిగాడు ఎల్లప్ప.

"ఆఁ" కొత్త కంఠం సర్దుకొని, మిలోడ (?) వాలు కుడిచి తిరిగిపెట్టుకొని, కనుబొమ్మలు కొత్త చిట్లించి, ముఖం కొద్దిగా ముడుచుకొని—

"నీ పేరేంట్రా?" అన్నాడు సుదర్శనం.

"నా పేరెందుకండి బాబూ."

"అవసరం వచ్చింది కనకనే అడుగుతున్నా" సింహంలా గర్జించాడు, కేష్ పెట్టె మీద చేతితో గట్టిగా గుద్దుతూ

పేరు చెప్పటానికి తటపటాయించాడు ఎల్లప్ప. చివరికి మెల్లిగా "ఎల్లప్ప" అని గొణిగాడు.

"సంతకం చేయటం వచ్చునా నీకు."

"అబ్బే...చాతకాదండి."

"మరయితే ఏం చేతనవునురా నీకు దొంగతనం చేయడం చేతవునా?" అన్నాడు సుదర్శనం; "సమాధానం ఏం చెప్తావ్" అన్నట్టు ఎల్లప్ప రెండు కళ్ళల్లోకి చూచాడు.

ఎల్లప్ప మాటాడలేదు.

సుదర్శనం గెట్టించాడు. "ఏంరా?"

"ఆ కాగితం నాదేనండి" అదురుతున్న పెదాలను అదిమిపెట్టలేక, చివరికి ప్రయత్నించి పలికాడు ఎల్లప్ప.

"ఏడిశావ్ లే! నిజం చెప్పు" మేఘంలా వురిమాడు సుదర్శనం.

"అబ్బే! నిజమేనండి!"

"అలాగైతే వుండు. ఆ నిజమేమిటో పోలీసులద్వారా తెలుసుకుంటాను" అని, క్షణంసేపు ఎల్లప్ప వేపు చూచి "నీ వాలకానికి వంద రూపాయల నోటొకటిరా!" అన్నాడు సుదర్శనం.

ఎల్లప్ప ముఖం వివర్ణమయింది కాళ్లు వణుకుతున్నై. పోలీసులమాట వినేసరికి అలవిమాలిన భయం ఎల్లప్ప హృదయ కుహరంలో బయలుదేరింది చివరికి తడబడుతున్న స్వరంతో "నిజమేనండి, ఆ నోటు దొంగిలించాను" అన్నాడు. అని సుదర్శనం కళ్ళల్లోకి జాలిగా చూచాడు

సుదర్శనం ముఖం ప్రఫుల్లమయింది. యుద్ధంలో శత్రువును జయించినవాడిమల్లే విజయోత్సాహంతో వుప్పొంగిపోయాడు. అతని పెదవులపై చిర్నగవు చిందులు తొక్కింది. ఇంచుమించు సగం నెరిసిన బొద్దుమీసాల్ని ఒహసారి చేతి మునివేళ్లతో సాజూకుగా దువ్వి ఎల్లప్ప వేపు దృష్టి నిగిడించి "భలేరా బేటా! మా మంచిపని చేశావ్! ఇక పో!" అన్నాడు సుదర్శనం.

ఎల్లప్ప మాత్రం స్తంభంలా అలానే నిల్చుండిపోయాడు సుదర్శనం మళ్ళీ హెచ్చరించాడు "పొమ్మంటే పోవేరా!"

ఈసారి ఎల్లప్ప సమాధానమిచ్చాడు "నా కాగితం!"

సుదర్శనం వికటాట్టహాసం చేశాడు. "అహ్హాహ్హా! ఏం కాగితంరా నీ మొహం. జైలు పూచల్ని లెక్కడదామని వుందేట్రా నీకు! పో, త్వరగా పో! ఇక్కడ్నించి! యజమాని వచ్చే వేళయింది. ఆయన వచ్చేడంటే అంతపనీ చేసి తీరుతాడు. ఊఁ; పోఁ!"

ఎలప్ప కళ్ళల్లో నీళ్లు గిర్రున తిరిగినై. నీళ్లతో నిండిన కళ్లతో ఒసారి సుదర్శనం వేపు చూచాడు ఏదో మాటలాడదామని నోరు విప్పాడు. కాని మాట పెదాలని దాటి పైకి రాలేదు.

ఎల్లప్పఅవస్థ సుదర్శనం గమనించక పోలేదు. తాను చేసేపని చెడ్డదని అతనికి

ప్రియ సోదరీమణులకు

నేను నర్సునో, డాక్టరునో కాదు. మీవలె సామాన్య స్త్రీని. నాకు వివాహమైన తర్వాత నేను భయంకరమైన కుసుమవ్యాధికి గురి అయితిని అకాల బహిష్టువల్ల బాధ, బలహీనత, నడుమునొప్పి, మూర్ఛ, తలనొప్పి ఏర్పడినది. నా భర్త వేల కొలది రూపాయలు ఖర్చుపెట్టి అనేక ఔషధములు యిప్పించిరి కాని ఫలితము కలుగలేదు. ఇలా మూడు సంవత్సరములు గడిచింది. అదృష్టవశాత్తు మా యింటికి వచ్చిన ఒక సన్యాసికి భిక్ష పెట్టునప్పుడు, ఆ మహాత్ముడు నన్ను చూచి "అమ్మాయి నీకేమి వ్యాధి. ఈ వయస్సులో నీ ముఖము పాలిపోయినదే" అని ప్రశ్నించిరి. వెంటనే నా భర్త నా వ్యాధి పూర్తి వివరములు ఆ మహాత్మునికి తెలిపిరి. మహాత్ముడు ఒక మందును చెప్పిరి. ఆ మందు నా వ్యాధిని పూర్తిగా పోగొట్టింది. ఈశ్వరాను గ్రహంవల్ల నాకు యిప్పుడు చక్కని బిడ్డలు గలరు ఈ మందును అనేక సోదరీమణులకు యిచ్చి వారి వ్యాధి నయం చేసినాను. ఇంకను అనేకులకు యిస్తున్నాను. "నారీ కల్యాణ్" నలభై ఆయుర్వేద ద్రవ్యములచే చేయబడినది. యీ మందును తయారుచేయుటకగు విలువకు మాత్రమే అమ్ముచున్నాను. దీనివల్ల నేనేమి లాభం పొందటంలేదు. పై వ్యాధిచే పీడింపబడు ఏ స్త్రీయైన నాకు వ్రాయండి. ఒక స్త్రీకి 15 రోజుల మందు తయారుచేయుటకు ఖర్చు రూ. 8/- పోసు ఖర్చు ప్రత్యేకము.

గమనిక: నేను పై వ్యాధికి మాత్రమే మందునివంపగలను
ఇతర వ్యాధులనుగూర్చి నాకు వ్రాయవద్దని గోరుచున్నాను

మీ పేరు, అడ్రసు యింగ్లీషులో వ్రాయండి.

Wanted Stockists in all towns:

KAMALAVATI,
Above A-1 Resturant, 3rd Floor, Grant Road Bridge,
BOMBAY-7

తెలుసు. కాని పరిస్థితుల ప్రాబల్యంవల్ల యీ నీచపుపనికి పెనకాడలేకపోతున్నాడు. పాపాణమేమీ కాదు అతని హృదయం! మంచిగలవారికున్న మంచి హృదయం లాంటిదే అతనికీ వుంది. కాని పరిస్థితులికి బానిస అయిపోవడంమూలాన మంచి హృదయంచేత చెడుగా ప్రవర్తింప చేస్తున్నాడు సుదర్శనం, తాత్కాలికంగా...

పెట్టెలోనుండి అయిదు రూపాయల కాగితం ఒకటి తీసి ఎల్లప్పవేపు చూస్తూ "ఇదిగో తీసుకో, యీ అయిదు రూపాయలూను. నేను కనక అమాత్రమైనా మట్టచెప్తున్నా! మరోడైతే అదీ వుండకపోను. నేనీపని చేయటానికి కారణం తెలుసునా? నాకు డబ్బు చాలా అవసరం కనుక..." అన్నాడు సుదర్శనం.

నిప్పు తగిలిన ప్రేలుడు మందులాగ జవాబిచ్చాడు ఎల్లప్ప "నేను దొంగతనం చేసింది కూడా అంగుళోసమేనండి!"

"ఛీ! నోర్ముయ్, నా కెంతవసరమో నీకేం తెలుసురా! ఇంక పోతావా, పోవా? పోలీసుల కప్పచెప్పమంటావా?" అని అతి కఠినంగా పలికాడు సుదర్శనం.

ఎల్లప్ప మారు మాట్లాడలేదు సుదర్శనం యిస్తున్న అయిదురూపాయిలనోటు తిరస్కరించి గుడ్లనీరు కుక్కుకుంటూ అక్కడనుండి కదిలిపోయాడు. అతను వెళ్ళిన దిక్కువేపే చూస్తూ అలానే కూర్చుండిపోయాడు సుదర్శనం.

* * *

ప్రొద్దున్న జరిగిన సంఘటనవల్ల విరిగిన మనస్సుతో యింటికి చేరుకొన్నాడు సుదర్శనం ఆ వేళ సాయంత్రం. ఇంటికి వచ్చీ రాగానే పెద్దకూతురు ఎదురై "నాన్నా, మాకు భయమేస్తూంది అమ్మని ఎంత పలకరించినా పలకటంలేదు. ఇప్పుడే నిన్ను తీసుకురమ్మని తమ్ముణ్ణి పంపించేను" అన్నది గాబరాగా

కూతురు చెప్పిన వార్తతోటి ఖంగారు పడిపోయాడు సుదర్శనం. గబగబా గదిలోకి వెళ్ళి భార్యచేతిని ఓమారు పరీక్షచేసి, ఆమెను పలకరించాడు. కాని ఆమె పలకలేదు. ఆరాటంతో డాక్టరు దగ్గరికి బయలుదేరాడు, చురుకుగా అంగలు వేసుకొంటూ.

అయిదురూపాయలు విజిటింగ్ ఫీజు చెల్లించి ఆ వూరిలోని ఒక పెద్దడాక్టర్ని తీసుకువచ్చాడు సుదర్శనం.

స్టెతస్కోపుతో గుండెలు ఓమారు పరీక్షించి, పెదవివిరుస్తూ "కేస్ చాలా సీరియస్‌గా వుందండీ" అన్నాడు డాక్టరు.

"అయితే ఏమంటారు" అని అనలేదు సుదర్శనం, అతనికళ్ళే అని వేసినై!

ఆతృతగా చూస్తున్న సుదర్శనం కళ్ళలోకి సూటిగా చూస్తూ "ఈ కేసు బాగు చేయటానికి కొన్ని యీమధ్యనే కనిపెట్టబడిన యింజక్షను లివ్వాలి, ఏమంటారు?" అని అడిగాడు డాక్టరు.

సుదర్శనం ఒక్కసారి తన జేబులోకి చేయిపోనిచ్చాడు. అంతవరకూ క్షేమంగా వున్న వందరూపాయిల కాగితం అతని చేతి ప్రేళ్లకు తగిలింది. వెనువెంటనే జేబులో నుండి చేయి తీసివేసి "తప్పకుండా ఇవ్వండి యింజక్షన్లు. నా భార్యను బ్రతికించే భారం మీది డాక్టర్" అన్నాడు సుదర్శనం కంపిత స్వరంతో.

ఆతర్వాత డాక్టరు ప్రిస్క్రిప్షను రాసి అది సుదర్శనానికిస్తూ "ఇవి వేగంగా తీసుకరండి, మీరు వచ్చేవరకూ నిరీక్షిస్తూంటాను" అన్నాడు.

సుదర్శనం ఆ కాగితం తీసుకొని చీకటిలో అదృశ్యమైపోయాడు.

పది పన్నెండు నిమిషాలు గడిచిన తరువాత యింజక్షన్లతో ప్రత్యక్షమయ్యాడు సుదర్శనం.

అవి చేత్తో తీసుకొంటూ సుదర్శనాన్నుద్దేశించి అడిగాడు డాక్టరు "అయితే డబ్బెంతయిందండీ మందులికి?"

"మొత్తం డెబ్భయిఅయిదు" అని గొణిగాడు సుదర్శనం.

"పది రూపాయలు ఎక్కువ కొట్టేశారండి ఆ వెధవలు. వాళ్ల ఖరీదు అరవై అయితే"

"మరయితే అసలు ఖరీదు నాకు ముందు ఎందుకు చెప్పలేదు" అని అడుగుదామనుకున్నాడు సుదర్శనం. కాని అడగలేదు.

డాక్టరు ట్రీట్‌మెంటు ప్రారంభించాడు. ఒకటి తర్వాత మరొకటి యింజక్షనులు యిస్తున్నాడు రోగికి. రెండు గంటలు గడిచిన తర్వాత కుర్చీమీదనుండి లేస్తూ "ఇక నేను వెళ్తానండీ; రోగికి బహుశా ఫరవాలేదు! ఈలోపున అవసరం వస్తే నాక్కబురుచేయండి. ప్రొద్దున్నే వచ్చిచూస్తా" అన్నాడు డాక్టరు.

డాక్టరు లేచి గుమ్మంవరకూ వెళ్ళి తటుక్కున వెనక్కు తిరిగి సుదర్శనంతో "మరి నా బిల్లు యిస్తారా!" అన్నాడు.

ఇప్పుడు వచ్చాడో లేదో అప్పుడే డబ్బుకోసం తొందరచేస్తాడనుకోలేదు సుదర్శనం. అతనికి అంతులేని ఆశ్చర్యం కలిగింది. కాని ఏం చేస్తాడు—

సుదర్శనం "బిల్లు ఎంత" అని అడిగేలోపల డాక్టరే చెప్పాడు- "ఇరవై రూపాయలు"

సుదర్శనం మారుమాటాడకుండా జేబులోనుండి రెండు పదుల కాగితాలు తీసిచ్చేశాడు డాక్టరుకి...

డాక్టరు వెళ్ళిపోయిన మరుక్షణంలోనే, అంతసేపూ తల్లిదగ్గర కూచునివున్న పెద్దకూతురు "అమ్మా" అని పొలికేక పెట్టింది. ఆ కేకకు వులిక్కిపడ్డాడు సుదర్శనం. గబగబా భార్యమంచందగ్గరకొచ్చి ఆమె చేతిని చూచాడు. చేయి చల్లగా తగిలింది...

సుదర్శనం కళ్లల్లో నీళ్లునిండినై. కన్నీళ్లు చెక్కిలిమీద జలజలా జారిపోయినై కిందికి. అతని ముఖం కన్నీటితో తడిసి గుడ్డిదీపపు కాంతిలో మెరుస్తున్నది. అకస్మాత్తుగా



అంతా చేస్తే ఇంతేనా!

అతని కళ్ళల్లో ఎల్లప్ప కదిలాడు. ఎల్లప్ప జ్ఞప్తికి రాగానే అతని ఆవేదన అధికమైంది. అక్రమంగా అతనివద్దనుండి వంద రూపాయలు లాక్కున్నాడు తను. లాక్కుని తను బావుకున్నదేమిటి? ఆ డబ్బంతా బూడిదలో పన్నీరైపోయింది. తన భార్య బ్రతకలేదు. చూస్తూచూస్తుండగానే వందరూపాయలూ కరిగి తరిగి మాయమైపోయినై. ఇంతకూ అసలు కారకు డెవరు? తనా? ఊహూఁ, కాదు! ఎల్లప్పా కాదు! అంతకీ కారకుడు డాక్టరు...అతనే తన భార్యను చంపేశాడు! వంద రూపాయలు అతనే మాయంచేశాడు! ఇంత దగా చేస్తాడా?—

సుదర్శనం పళ్లు పటపట కొరికాడు. అతనిలో తీవ్రప్రతీకారవాంఛ ప్రబలింది. గబగబా అంగలు వేసుకుంటూ డాక్టరు కోసం బయలుదేరాడు.

* * *

"ఎవరు నువ్వు? ఎవర్నీ అడక్కుండా అలా లోనికి పోతావేఁ?" అటకాయించాడు కాంపౌండరు.

చటుక్కున ఆగాడు సుదర్శనం. కాంపౌండరువేపు తీక్షణంగా చూస్తూ "డాక్టరు కోసం; నేనెవరినైతే నేం, అదంతా నీకు అనవసరం" అన్నాడు గంభీరంగా.

"అలాగైతే యిక్కడే వుండు; లోపలికెళ్లకూడదు"

"ఎందుచేత" అని అడిగాడు సుదర్శనం.

"ఎవరో రోగిని పరీక్షిస్తున్నారు డాక్టరుగారు. ఆ పనైనతర్వాత బయటకి వస్తారు. అప్పుడు—" ఇంకా ఏదో అనబోతున్నాడు కాంపౌండరు అతని మాటకు అడ్డుతగిలాడు సుదర్శనం "ఊఁ, చాల్లే" అని ఓ బెంచీమీద చతికిలబడ్డాడు.

పావుగంటసేపు గడిచింది—

ఇంతలో తలుపుతోసుకొని హఠాత్తుగా బయటికి వచ్చినమనిషి - సుదర్శనం యింతసేపటినుండీ ఎదురుచూస్తూన్న డాక్టరు - కాదు. అతడు ఎల్లప్ప!

తెల్లబోయాడు సుదర్శనం. "ఎల్లప్పా" అని అప్రయత్నంగా అనేశాడు.

ఎల్లప్ప బాధగా మూల్గుతూ అన్నాడు "హాఁ, నేనే!"

సుదర్శనం లేచి గబగబా వెళ్ళి అతని చేతులు పట్టుకొని "నన్ను క్షమించు ఎల్లప్పా" అన్నాడు.

"ఊఁ" అని మూలిగాడు ఎల్లప్ప.

"ఏం? అలావున్నావు? ఏమొచ్చింది నీకు" అని అడిగాడు సుదర్శనం ఆతృతగా.

"తర్వాత చెప్తాలెండి, పదండి" అంటూ బయటికి నడిచాడు ఎల్లప్ప. పిచ్చిగా అనుసరించాడు సుదర్శనం తను వచ్చిన పని ఓమూల మూటగట్టి పెట్టి...

అప్పుడే ఏటివారనున్న "టవర్ క్లాక్" ఠంగుఠంగుమంటూ పదిగంటలు కొట్టింది, గాఢ నిశ్శబ్దాన్ని భిన్నపరుస్తూ. ఆ శబ్దం విన్న సుదర్శనం ఒళ్లు ఝల్లుమన్నది. దూరాన నింగిమీద తారకలు మిలమిలా మెరుస్తున్నాయి. చంద్రుడు మానవుల కష్టాల్ని చూడలేక కాబోలు మబ్బుల్లో దూరి దాక్కున్నాడు. ఆకాశం మేఘావృతమైంది. కొద్దికొద్దిగా వానతుంపరలు రాలటం మొదలుపెట్టాయి. వానతుంపరులకు తారురోడ్డు క్రమంగా తడుస్తూవుంది. దానిమీదనే నడుస్తున్నారు ఎల్లప్పా, సుదర్శనమూ.

సుదర్శనం తనకు జరిగినదంతా ఎల్లప్పతో చెప్పి కళ్ళనీళ్లు కుక్కుకున్నాడు. నడుస్తూ నడుస్తూ చటుక్కున సుదర్శనం ఆగి "అయితే నువ్వాసుపత్రి కెందుకొచ్చావ్!" అని అడిగాడు.

ఎల్లప్ప కళ్లల్లో నీళ్ళుబికాయి. చిరిగి బాగా చివికిపోయిన ధోవతితో కళ్ళు తుడుచుకొని "సుదర్శనంగారూ! నే నసలు చావలేక బ్రతుకుతున్నానండి...ఇప్పుడు నే నే ఆశతోటీ జీవించటంలా. ఇంతవరకూ నా లచ్చికి పెళ్ళిచేసి కనులవిందు చేసుకోందామన్న ఆశతో జీవించేవాణ్ణి. కాని యిప్పుడు...యిప్పుడు ఆ ఆశ పోయింది. మా మేనేజరు అమాకీ లాగాడు. నేను దొంగనని నిర్ధారణ చేశారు. తర్వాత డబ్బేదని అడిగాడు - లేదన్నాను. చావ తన్నించాడు...ఆ తర్వాత తోటిపనోళ్లు నామీద జాలితలచి యీ ఆసుపత్రికి తీసుకొచ్చారు నన్ను" అన్నాడు. ఇలా అని సుదర్శనం వేపు చూచాడు.

సుదర్శనం కన్నీళ్ళు విడుస్తున్నాడు. కన్నీటిని తుడుచుకొంటానికి ప్రయత్నించకుండానే ఎల్లప్పని అడిగాడు "వాళ్లు డబ్బు ఏది అని అడిగినప్పుడు నా పేరెందుకు చెప్పావు కాదూ?"

"నాపని ఎలాగా పోయింది. మీ పేరు చెప్పి డబ్బు యిచ్చివేసినా మళ్లీ నాకు పని యిస్తారని నమ్మకం నాకు లేదు. అటువంటప్పుడు వృథాగా మిమ్మల్నిందులో యిరికించటం దేనికి? అపైన మీ యజమానికి తెలిస్తే మీ పనికి కూడా ముప్పొస్తాది" అన్నాడు ఎల్లప్ప.

ఎల్లప్ప విశాల హృదయానికి సుదర్శనం ఆశ్చర్యపోయాడు. నిజమే! తన పేరు చెబితే నిజంగా ముప్పొచ్చేవుండును. అసలే తన యజమాని మంచిమనిషి కాడు - ఎల్లప్ప తనకుచేసిన మేలుకి ఏమి చేయాలో సుదర్శనానికి తోచలేదు. ఏవిధంగా కృతజ్ఞత చూపాలో తెలీలేదు.

ఎల్లప్ప మళ్ళీ అన్నాడు "ఇప్పుడు నాకు జీవనాధారం అసలే లేదు. వున్న కాస్త పనీ పోయింది...ఇకముందు తింటానికే కూడు దొరకదు. ఇంక నా లచ్చికి పెళ్ళేలా సెయ్యనూ?"

నిరాశగా నిట్టూర్చాడు ఎల్లప్ప. అతడి మాటలు సుదర్శనం హృదయాన్ని గాయపరచినై. ★



అయ్యో, నాకుండలు!

ఎస్ట్రెలా బ్యాటరీలు వాడుచుంటే ఇట్టు అడ్డము తగలడమనేది వుండదు, అవి ఎక్కువ శక్తిగలిగి ఎక్కువ కాలము మన్నుటయేగాక తక్కువ ధరగలవి.

ఎస్ట్రెలా బ్యాటరీలు

ఎస్ట్రెలా బ్యాటరీస్ లిమిటెడ్.

బొంబాయి—ఢిల్లీ—మద్రాసు—కాన్పూరు—గౌహతి—కలకత్తా.

NAS